బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

కాచిగూడ, జూన్ 16 : బీసీలకు రిజర్వేషన్ల అమలు తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీలకు 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, 73,74 వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి6 ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను పెంచకుండా ఎన్నికల నిర్వహించడానికి సన్నాహాలు చేస్తుందని, అదే జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ముత్యాలరావు, డాక్టర్ ప్రశాంత్ నిమ్మర్, భూషణ్ భాస్కర్, ప్రదీప్ గౌడ్, సత్య ప్రకాశ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

టెన్ పిన్ బౌలింగ్..విజేతగా జ్ఞానేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో నగరానికి చెందిన జి.జ్ఞానేశ్వర్ మొదటి స్థానం సాధించి విజేతగా నిలువగా.. నవీన్ సిద్ధానికి రెండవ స్థానం లభించిందని తెలంగాణ టెన్ పిన్ బౌలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. ఫైనల్ మ్యాచ్‌లో రెండు గేమ్‌లు కలిపిన పిన్‌ఫాల్ ఆధారంగా 4వ సీడ్ జ్ఞానేశ్వర్, టాప్‌సీడ్ నవీన్ సిద్ధం 19 పిన్‌ల తేడాతో ఓడించి తొలి టైటిల్ సొంతం చేసుకున్నారు. ముందుగా స్టేఫ్ ల్యాడార్ ఫైనాన్స్‌లో రెండో మ్యాచ్లో జ్ఞానేశ్వర్ రెండవ సీడ్ కోట్టి నరేష్ పై 51 పిన్‌ల తేడాతో విజయం సాధించాడు. ప్రత్యేక బహుమతుల్లో భాగంగా 6 గేమ్ ల బ్లాక్‌లో నవీన్ సిద్ధం 198-18 గేమ్ లలో అత్యధిక సగటు ర్యాంక్ సాధించినట్లు శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. – కాచిగూడ, జూన్ 16

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

మెహిదీపట్నం, జూన్ 16 : వాహనాలు వేగంగా నడపడంతో బస్తీలో ప్రమాదాలు జరుగుతున్నాయని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ రెడ్ హిల్స్ చింతల్ బస్తీ వీర్ నగర్ దళిత బస్తీ నాయకులు అనిల్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అధికరణతో మాట్లాడి స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గోల్నాకలో నిర్వహించిన వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూన్ 16: పలు స్వచ్ఛంద సంస్థలు స్థానికంగా ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం ఆల్ ఇండియా పాయం-ఎ-ఇన్సానియత్ ఫోరం (ఏఐపీఎఫ్) ఆధ్వర్యంలో గోల్నాక పెరెల్ గార్డెన్‌లో ఏర్పాటు చుసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో పలు రకాల వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఏఐపీఐఎఫ్ సంస్థ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ వైద్యశిబిరంలో పేదలు పాల్గొని వైద్య పరీక్షలు చేయుంచుకొని ఉచితంగా మందులు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఐఎఫ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ఆరుగురు విద్యార్థినులకు టీసీఎస్ జాబ్ ఆఫర్‌లెటర్లు

సుల్తాన్ బజార్, జూన్ 16 : ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో మూడవ సంవత్సరం ఫిజికల్ సైన్సెస్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆరుగురు విద్యార్థినులు బి.కాంచన, జి. శ్రీజ, ఏం.ప్రవీణ, ఆర్.కీర్తన, తహ్రీమ్ ఫాతిమా, జయశ్రీ చిన్నిగారి, హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీ టీసీస్ నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ఐటీ రంగంలో ఉద్యోగాన్ని పొందారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ పేర్కొన్నారు. టీసీస్ లో ఉద్యోగం పొందిన విద్యార్థులకు కంపెనీ ఆఫర్ లెటర్లు ఇవ్వడంతో విద్యార్థులను అభినందించారు. కళాశాల టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ శ్రీకాంత్, టీఎస్కేసీ ఎఫ్టీఎం చంద్రకళ, సంబంధిత విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ

ప్రధాన రేషనింగ్ అధికారి పదవీ బాధ్యతలు స్వీకరణ



అబిడ్స్, జూన్ 16: జంట నగరాల ప్రధాన రేషనింగ్ అధికారిగా ముజమ్మిల్‌ఖాన్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. గతంలో ప్రధాన రేషనింగ్ అధికారిగా ఉన్న ఫణిందర్ రెడ్డి బదిలీ కాగా ఆయన స్థానంలో విద్యాసాగర్‌ను నియమించిన విషయం విధితమే. అయితే ఆయన బాధ్యతలను స్వీకరించ లేదు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా ఉన్న ముజమ్మిల్‌ఖాన్‌ను పౌరసరఫరాల డైరెక్టర్‌గా బదిలీ చేసి చీఫ్ రేషన్ ఇన్చార్జిగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ప్రజలకు సేవలందించే వారే నాయకులు

ప్రజలకు సేవలందించే వారే నిజమైన నాయకులని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ అడ్‌హాక్ కమిటీ సభ్యుడు కే శేఖర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తలసాని శేఖర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపించారు.

– మెహిదీపట్నం, జూన్ 16

అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలకు మరమ్మతులు

వీధిలైట్లకు మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్ బి.పద్మారెడ్డి

అంబర్‌పేట, జూన్ 16: బాగ్‌అంబర్‌పేట డివిజన్ నందనవనం కాలనీలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వెళ్లగా ఆమె సోమవారం వీధి లైట్లకు మరమ్మతులు చేసే సిబ్బందిని పిలిపించి కాలనీలో వీధి దీపాలకు మరమ్మలు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని అన్ని ప్రాంతాలలో వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తున్నామని తెలిపారు.

మీ సమస్యలు చెప్పండి..

నల్లకుంట ఫీవర్ దవాఖాన చౌరస్తాలో పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఇతర అధికారులు

అంబర్‌పేట, జూన్ 16 : సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఉంటే చెప్పండంటూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పారిశుధ్య కార్మికులను అడిగారు. వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకునే ప్రయత్నం చేశారు. నల్లకుంట డివిజన్‌లోని ఫీవర్ దవాఖాన చౌరస్తాలో ముందస్తు వర్షాకాల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. మూడు రోజుల పాటు జరుగనున్నన ఈ స్పెషల్ డ్రైవ్‌లో అంబర్‌పేట సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి పారిశుధ్య కార్మికులు పాలుపంచుకున్నారు. ఈ స్పెషన్ డ్రైవ్ జరుగుతున్న తీరును కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అడిషనల్ కమిషనర్ శానిటేషన్ రఘుప్రసాద్, జోనల్ కమిషనర్ రవికిరణ్, డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ డా.హేమలతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. వానాకాలం మొదలైనందున కార్మికులకు ఇచ్చే కిట్లు ఇంకా ఇవ్వలేదని అడి గారు. దానికి వారం రోజుల్లో కిట్స్ అందరికీ అందుతాయని చెప్పారు. రాంకీ సిబ్బంది, జీహెచ్ఎంసీ సిబ్బందికి మధ్య సమన్వయం లేకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కార్పొరేటర్ వై.అమృత కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఆ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటానని కమిషనర్, కార్పొరేటర్‌కు హామీ ఇచ్చారు. అక్కడ నుంచి అంబర్‌పేట పటేల్‌నగర్‌లో శానిటేషన్ పరిస్థితిని తనిఖీ చేశారు. గోల్నాక వడ్డెరబస్తీలో రాంకీ చేస్తున్న జీవీపీ పాయింట్ లిఫ్టింగ్‌ను డీసీటీవో ద్వారా ట్రాకింగ్ చేయాలని జోనల్ కమిషనర్‌కు చెప్పారు. అలాగే మూసారాంబాగ్ నుంచి ఎస్టీపీ వరకు హెచ్ఆర్‌డీసీఎల్ రోడ్డును పరిశీలించారు. అక్కడ రోడ్డుకు ఇరువైపులా ఉనున్న మట్టి, చెత్తాచెదారం, వ్యర్థాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. అనంతరం అంబర్‌పేటలో కొత్తగా నిర్మించిన ఎస్టీపీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఈ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్‌జేలో రోగి సహాయకులకు అన్నదానం

అన్నదానం చేస్తున్న డాక్టర్ ఎస్ఎం ముజీబుస్సేనీ

సుల్తాన్‌బజార్, జూన్ 16 : అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబుస్సేనీ ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో పేద రోగుల సహాయకులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణగౌడ్, ఉపాధ్యక్షుడు టీ. పర్వతాలుతో కలిసి అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్. రాజ్ కుమార్, హైదరాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి ఖలీద్ అహ్మద్, ముకీమ్ ఖురేషి, టీఎన్జీవో ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి. శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, హైదరాబాద్ జిల్లా ఏపీఆర్ఓ వహీద్, ముస్తఫా షరీఫ్, మహ్మద్ హబీబ్ చావుష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

రాజ్యసభ సభ్యుడు నిరంజన్‌రెడ్డిని కలిసి సమస్యలు విన్నవిస్తున్న ఉప్పు సుధాకర్

అంబర్‌పేట, జూన్ 16 : అఖిల భారత బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల తరపున కేంద్ర ఉద్యోగులు, డిఫెన్స్ ఉద్యోగులు, రిజర్వు బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులతో సమానంగా మిగతా బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులకు పింఛను పెంచటం లేదని అఖిల భారత జాతీయ విశ్రాంత ఉద్యోగుల ఉప ప్రధానకార్యదర్శి ఉప్పు సుధాకర్ రాజ్యసభ సభ్యుడు ఎస్. నిరంజన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని రాజ్యసభలో ప్రస్థావించి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టి కి తీసుకురావాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం విశ్రాంత బ్యాంక్ ఉద్యోగులకు ఉచిత వైద్య సౌకర్యం కలిపించాలని నిరంజనరెడ్డికి విన్నవించారు.

క్రికెట్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విజేతలకు పత్రాలను అందిస్తున్న సీఐ వర్మ

చార్మినార్, జూన్ 16: నేటి యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించడంతోపాటు భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయి, క్రికెట్ క్రీడా పోటీల్లో తమ సత్తా చాటాలని, ఛత్రినాక పోలీస్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్ వర్మ అన్నారు, షంషీర్‌గంజ్‌లోని శారదమైదానంలో కిడాన్‌స్పోర్ట్స్ అకాడమీ, రెండవ వార్షికోత్సవ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది, ఈ కార్యక్రమానికి సీఐ నాగేంద్ర ప్రసాద్ వర్మ, ఎస్సై త్రిమూర్తులు, ముఖ్య అతిథులుగా హాజరై, కిడాన్‌స్పోర్ట్స్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్, ఏబీ ప్రకాశ్‌తో కలిసి, విజేతలకు, విన్నింగ్ ట్రోఫీ, రన్నర్ ఆఫ్ ట్రోఫీ, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్ మాన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లా ట్రోఫీలతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా, గ్లాడియేటర్ టీం, కెప్టెన్ తేజస్, వైస్ కెప్టెన్ వికాస్ లు, రన్నర్లుగా సిలయన్స్, కాలే వికాస్‌వర్ధన్, వైస్ కెప్టెన్ కాలే వివేక్‌ర్ధన్ లకు, ట్రోఫీలను అందజేసి సత్కరించారు. క్రికెట్ కోచ్ ఆసీస్ శ్రీవాస్తవ్, కోచ్ కే దుర్గాప్రసాద్, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఆటో మీటర్ చార్జీలను తక్షణమే పెంచాలి

రవీంద్రభారతి,జూన్16 : హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో రిక్షా పర్మిట్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసినందుకుగాను రవాణ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వ ప్రతిపాదన ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘం జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆటో రిక్షా డ్రైవర్ల సంఘం జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశ్ వి.మారయ్య, మహేష్, పి.శ్రీకాంత్, అజయ్‌బాబు, వి.ప్రవీణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కన్వీనర్ బి.వెంకటేశ్ మాట్లాడుతూ ఆటో రిక్షా పర్మిట్లు జారీకి, రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు గత రెండు దశాబ్దాలుగా అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ కోదండరామ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో చర్చలు జరిపి జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా 60వేల ఆటో రిక్షా పర్మిట్లు ఇవ్వడానికి ప్రభుత్వం జీవో జారీకి కృషిచేశారని తెలిపారు. ఆటో డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.12,000 వేల ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదగిరి, పి.రాంరె డ్డి, ఎంఎ సలీం తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలను బాగుచేయండి

వచ్చే వాన కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జలమండలి అధికారులు డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ కోరారు. సోమవారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జలమండలి అధికారులతో కార్పొరేటర్ పాదయాత్ర చేసి అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏఈ భావన, సీఐ వెంకటేశ్ యాదవ్, సుభాష్ పటేల్, నర్సింగ్ రావు, సూరి, లావణ్య, నరేందర్ పాల్గొన్నారు. – కాచిగూడ, జూన్ 16

భార్యాభర్తల గొడవ.. భర్త రైలు కింద పడి ఆత్మహత్య

కాచిగూడ, జూన్ 16 : భార్యాభర్తల మధ్య గొడవతో భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కాచిగూడ రైల్వే పీఎస్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గౌలిపురకు చెందిన కె.అనిల్‌కుమార్(38) మెడికల్ షాపులో పనిచేస్తాడు. కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుంది. దీంతో మనస్తాపం చెందిన అనిల్ కుమార్ ఉప్పుగూడ రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం డెమో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ, జూన్ 16: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (60)సోమవారం బుద్వేల్-హుండానగర్ రైల్వే స్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో ఆ వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతిని ఒంటిపై తెలుపు కుర్త ధరించి, ఎత్తు 5. 4 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 8143807592 లో సంప్రదించాలని లక్ష్మణాచారి కోరారు.

తాగి మైకంలో పాత నేరస్తుడు అసభ్య ప్రవర్తన

గోల్నాక, జూన్ 16 : ఓ వ్యక్తి తాగిన మైకంలో ఇంట్లో వీరంగం సృష్టించిన ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్ పేట పటేల్‌నగర్‌కు చెందిన ముడావత్ శంకర్ (26) పాత నేరస్తుడు. దివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చి తన భార్యతో గొడవకు దిగాడు. తాగిన మైకంలో అద్దం పగులకొట్టి తనకు తాను తీవ్రంగా గాయపరుచుకున్నాడు. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడికి చేరుకున్న పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం దవాఖానకు తరిలించడానికి ప్రయత్నించగా వారిని సైతం తిడుతూ రచ్చ చేశాడు. తన భార్యతో స్థానికంగా ఉండే దేవేందర్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని పోలీసులకు తెలిపాడు. అతనిపై చర్యలుతీసుకోవాలని కోరాడు. ఎట్టకేలకు శంకర్‌ను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అతనిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

27నుంచి ప్రీమియర్ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ఎక్స్‌పో

ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 16 : భారత మంత్రిత్వ శాఖ(ఎంఎస్ఎంఈ), తెలంగాణ ప్రభుత్వం, ఇన్వెస్ట్ ఇండియా(నీతి ఆయోగ్), నాస్కాం, టీ హబ్, ఎన్ఎస్ఐసీ, ఏఐసీ, రిచ్ సంస్థల సహకారంతో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో జూన్ 27 నుంచి 29 వరకు నగరంలోని హిటెక్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రీమియర్ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ టెక్నాలజీ షో నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ సింఘాల్ తెలిపారు. రెడ్ హిల్స్ లోగల ఫ్యాప్సి కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ ఎక్స్‌పోను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభిస్తారని సురేష్ సింఘాల్ తెలిపారు. పరిశ్రమల రంగాలలో సాంకేతికతను ప్రోత్సహించి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి ఆత్మనిర్భర్ భారత్ దిశగా అడుగులు వేయడమే లక్ష్యంగా ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్స్‌పోలో ఆయా సంస్థలు 110 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నాయని, సుమారు 15వేల మంది సందర్శకులు ఎక్స్‌పోను సందర్శిస్తారని అన్నారు. ఎక్స్‌పో కన్వీనర్ విమలేష్ గుప్తా, ఫ్యాప్సీ ఉపాధ్యక్షులు కే కే మహేశ్వరి మాట్లాడుతూ రెండవ ఎక్స్‌పోను ఫ్యాప్సీ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

లంగర్‌హౌస్ చెరువులో గుర్రపుడెక్కను తొలగించండి

జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఫిర్యాదుచేస్తున్న నాయకులు

మెహిదీపట్నం, జూన్ 16 : హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి దత్తత తీసుకున్న లంగర్ హౌస్ చెరువులో భారీగా పెరిగిన గుర్రపు డెక్క, వ్యర్థాలను తొలగించి ప్రజలకు దోమల భారీ నుంచి విముక్తి కలిగించాలని. లంగర్ హౌస్ చెరువును రక్షించడానికి చర్యలు తీసుకోవాలని బీజేపీ హైదరాబాద్ లోకసభ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి కోరారు. నగర మేయర్ విజయలక్ష్మి గతంలో దత్తత తీసుకున్న చెరువులో గుర్రపు డెక్క పెరిగి పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నదని, చీకటి పడిందంటే ప్రజలు దోమల బాధకు తట్టుకోలేకపోన్నారని, విషవ్యాధులు ప్రబలు తున్నాయని అన్నారు. దీనిపై యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని సోమవారం జీహెచ్ఎంసీలో వినతి పత్రం అందజేశారు. గతంలో లంగర్ హౌస్ చెరువు 38 ఎకరాలు విస్తీర్ణంలో ఉండేదని, ఇప్పుడు ఆ చెరువు 24 ఎకరాలకు కుచించుకు పోయిందని కొందరు కబ్జాకోరులు ఎఫ్‌టీఎల్‌లో కూడా నిర్మాణాలు చేపట్టి చెరువును ఆక్రమించారన్నారు. అంతేకాకుండా చెరువు నుంచి నీరు బయటకు పోవడానికి గతంలో ఉన్న తూములను కూడా ధ్వంసం చేసి, చెరువు ఫెన్సింగ్‌ను విరగొట్టి అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపట్టి చెరువు స్వభావాన్ని పూర్తిగా మార్చి వేశారని పేర్కొన్నారు. ఈ ఎఫ్‌టీఎల్‌లో అక్రమాలకు పాల్పడిన వారి కోసం చెరువును కుదించి ప్రహరీ గోడ నిర్మాణం జరిగిందని, అంతేకాకుండా గతంలో ఉన్న చెరువు పరిధి ఫెన్సింగ్‌ను అక్రమార్కులకు అనుకూలంగా ఉండేటట్లు రాకపోకలు సాగిస్తూ పార్కింగ్ యాడ్‌గా మార్చారన్నారు. స్థానికులంతా చెత్త వేసి చెరువును పూర్తిగా కలుషితం చేస్తున్నారని, అక్రమంగా నిర్మించిన రోడ్డు,అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువును కాపాడాలన్నారు. పూర్వం వలె చెరువుకు ప్రహరీ నిర్మాణం చేసి పరిరక్షిస్తారని అదేవిధంగా చెరువును కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మజీపూర్ణ చందర్రావు, దొమ్మటి శ్రీకాంత్, నాగేంద్ర ప్రకాశ్‌రెడ్డి, ఆమంచి శ్రీకాంత్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

డిపోలో గ్రాండ్ మండే ఛాలెంజ్

గ్రాండ్ మండే ఛాలెంజ్‌లో భాగంగా సోమవారం డ్రైవర్స్, కండక్టర్స్, సూపర్వైజర్స్ ఇతర సిబ్బందిని ప్రోత్సహించడానికి రీజినల్ మేనేజర్ హైదరాబాద్ సుధా పరిమళ మెహిదీపట్నం డిపోను సందర్శించారు. డ్రైవర్ కండక్టర్లను ప్రోత్సహపరచడానికి గుడ్డే బిస్కెట్ ప్యాకెట్స్, అలాగే మెట్రో డీలక్స్ సర్వీస్ బస్సులలో ఉద్యోగం చేస్తున్న వారికి హ్యాండ్ మైక్‌లను అందించి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మెకానికులు కూడా గుడ్ కండిషన్ బస్సులను అందించాలని సూచించారు. డిపో మేనేజర్ బీ.వీ. కృష్ణ మూర్తి, అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ రెహమాన్, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 16

గోల్నాకలో వికసిత భారత్

గోల్నాక, జూన్ 16: